# రాజీలేని పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ)



**జనగామ, ఏప్రిల్21:** భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకొని, దేశాన్ని మతోన్మాద, కార్పొరేట్ కబంధ హస్తాల నుండి విముక్తి చేసి సమ సమాజ స్థాపనకై రాజీలేని పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సీపీఐ జనగామ పట్టణ కార్యదర్శి సొప్పరి సోమయ్య తెలిపారు. మంగళవారం జనగామ పట్టణంలో సిపిఐ ఆధ్వర్యం లో ఇంటింటికి తిరుగుతూ పార్టీ ప్రచారం చేస్తూ, పట్టణములో ఉన్నటువంటి మేధావులు పార్టీ సానుభూతిపరులు,సిపిఐ పార్టీకి ఆర్థిక సహాయ సహకారాలు అందించాలనే కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ కార్మిక, రైతు, మహిళా, విద్యార్థి, యువజన, కవులు, కళాకారులు తదితర ప్రజ సంఘాలను ఏర్పాటు చేసి వెట్టి చాకిరి విముక్తి కొరకు, కార్మికులకు కర్షకులకు దోపిడి నుండి విముక్తి చేయడానికి పోరాటాలు చేస్తున్న పార్టీ సిపిఐ పార్టీ అన్నారు.ఈ శతాబ్దకాలంలో ఎన్నో పోరాటాలు ఎన్నో త్యాగాలు ఎంతోమంది అమరవీరుల రక్తతర్పణంతో ఎన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలో సీపీఐ కి తనకంటూ ఒక ప్రత్యేకత స్థానం సంపాదించుకున్నదని, నిరంకుశ నిజాంను గద్దె దించడానికి సాగిన మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో వేల గ్రామాలకు విముక్తి, 10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనమైన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని అన్నారు. దేశంలో అనేక ప్రాంతాలలో దున్నేవాడికి భూమి కావాలని భూసంస్కరణ కోసం వీరోచిత పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐది అని, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ రైతుల హక్కులను కాలరాసే విధంగా మూడు రైతు చట్టాలను తీసుకొచ్చిందని, అదేవిధంగా కార్మిక హక్కులను హరించే నాలుగు కార్మిక కోడులను, విద్య వైద్య ప్రైవేటీకరణ ఉద్యోగ అవకాశాలను కల్పించకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ఎల్ఐసి బ్యాంకు టెలికం, చివరకు రక్షణ రంగాన్ని కూడా ప్రైవేటుపరం చేస్తూ ఆదాని అంబానీ లాంటి కార్పొరేట్ పెట్టుబడిదారులకు దోచి పెడుతున్నారు అన్నారు. ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహిస్తూ కాంట్రాక్టు విధానాన్ని అమలు చేస్తున్నదని, నేడు దేశంలో నెలకొన్న పరిస్థితులలో కమ్యూనిస్టులు మరింత బలపడాలని వామపక్ష ప్రజాతంత్ర పూర్వగామి శక్తులు కోరుకుంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాతూరి సుగుణమ్మ, ఆది సాయన్న, పుప్పాల ఐలయ్య, బెజగం చంద్రయ్య, మురారి కార్ సుదర్శన్, కందాల యాదలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల దిశగా ఎర్వగూడ బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ మన్నె శ్రీకాంత్ ముదిరాజ్ చురుకుదనం

**– ఐక్యతతో పనిచేస్తేనే విజయాలు సాధ్యం అని సబితా ఇంద్రారెడ్డి సూచన**





**శంకర్ పల్లి ఏప్రిల్ 21 భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి / చేవెళ్ల నియోజకవర్గం :-** వచ్చే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని మహేశ్వరం శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు.ఈరోజు ఉదయం ఆమె నివాసంలో ఎర్వగూడ బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ మన్నె శ్రీకాంత్ ముదిరాజ్ తో పాటు కొత్తపల్లి మాజీ ఎంపీటీసీ దయానంద గౌడ్, కుమ్మరి శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సమావేశంలో రాబోయే ఎన్నికల వ్యూహాలు, స్థానిక రాజకీయ పరిస్థితులపై చర్చించారు. గ్రామ స్థాయిలో ఐక్యత, సమన్వయం ఉంటేనే విజయాన్ని సాధించవచ్చని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు కృషి చేయాలని సూచించారు

# గర్భిణీలు, బాలింతలు మరియు పిల్లలు సిరి ధాన్యాలతో పాటుగా మన పరిసరాలలో దొరికే కాయగూరలు, ఆకుకూరలు, పండ్లు తప్పకుండా తీసుకోవాలి: సూపర్వైజర్ విజయలక్ష్మి





**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య :** దేవరకొండ పట్టణంలో మైనంపల్లిలో పోషణ పక్షంలో భాగంగా, గ్రామపంచాయతీ పరిధిలోని కొర్రతండ అంగన్వాడీ కేంద్రశీ మరియు దేవరకొండ కేజీబివి హాస్టలో పోషణ పక్షం ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ విజయలక్ష్మి మరియు డి సిపియు యూనిట్ సభ్యులు అంజలి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పకుండా పోషక విలువలు కలిగినటువంటి ఆహార పదార్థాలు ప్రతినిత్యం తీసుకోవాలి అని వివరించారు, ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు మరియు పిల్లలు సిరి ధాన్యాలతో పాటుగా మన పరిసరాలలో దొరికే కాయగూరలు, ఆకుకూరలు, పండ్లు తప్పకుండా తీసుకోవాలి అని తెలియజేయడం జరిగింది. అలాగే వేయి రోజుల ప్రాముఖ్యత గురించి,మూడు నుంచి ఆరు సంవత్సరాల వయసులో పిల్లల మెదడు 90 శాతం అభివృద్ధి జరుగుతుంది కాబట్టి ఈ వయసులో పిల్లలకు ఎక్కువ అవకాశాలు కల్పించాలి అప్పుడే వారి అభివృద్ధి కుంటూ పడకుండా ఉంటుందని తెలియజేయడం జరిగింది. అలాగే డిసిపియు యూనిట్ మెంబర్ అంజలి బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి, బాల్యవివాహాలు చేయడం ద్వారా తల్లిదండ్రులకు మరియు ప్రోత్సహించే అటువంటి వారికి ఎలాంటి శిక్షలు పడతాయి అని వివరించడం, తల్లిదండ్రులు లేని అనాథ బాలలకు మిషన్ వాత్సల్య పథకంపై అవగాహన కలిపించడం అక్రమంగా పిల్లలను దత్తత తీసుకోవడం ఇవ్వడం చట్టరీత్య నేరం అన్ని అవగాహన కల్పించటం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొర్ర రాంసింగ్ గారు మాట్లాడుతూ అంగన్వాడీ కి పిల్లలను పంపించాలి గవర్నమెంట్ నుండి వచ్చేవి బెనిఫిట్స్ వినియోగించుకోవాలని అలాగే ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ సావిత్రి, హెల్త్ డిపార్ట్మెంట్ నుంచి పల్లె దావకాన డాక్టర్ స్వాతి ఏఎన్ఎం విద్యావతి విజయ,అంగన్వాడి టీచర్లు బుజ్జి , కమలమ్మ, లచ్చి ఆశా కార్యకర్త దానమ్మ వార్డ్ మెంబెర్స్,తల్లిదండ్రులు యూత్ పాల్గొనడం జరిగింది

# కొండ మల్లేపల్లి మండలంలో పిడుగుపాటు: రైతుకు చెందిన రెండు ఎద్దులు మృతి

**– ప్రభుత్వం స్పందించి తక్షణమే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్థులు, బాధిత రైతు కోరుతున్నారు.**




**కొండ మల్లేపల్లి భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య :** మల్లేపల్లి, ఏప్రిల్ 21:లి నల్గొండ జిల్లా కొండ మల్లేపల్లి మండలం వద్యతండా గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం సాయంత్రం పిడుగుపాటుకు రెండు ఎద్దులు మృతి చెందాయి.
వివరాల్లోకి వెళితే, వద్యతండా గ్రామానికి చెందిన రైతు బండోత్ బుడ్డ (తండ్రి: బిచ్య) కు చెందిన రెండు అరక నాగలి ఆవులు పొలంలో మేత మేస్తుండగా సాయంత్రం 4:25 గంటల ప్రాంతంలో కురిసిన అకాల వర్షానికి ఒక్కసారిగా పిడుగు పడింది. దీంతో రెండు ఎద్దులు అక్కడికక్కడే మృతిచెందాయి.
వ్యవసాయ పనులకు కీలకమైన ఎద్దులు చనిపోవడంతో రైతు కుటుంబం తీవ్రంగా నష్టపోయింది. సుమారు లక్ష రూపాయల మేర నష్టం వాటిల్లిందని బాధిత రైతు తెలిపాడు. విషయం తెలుసుకునీ ఘటనా స్థలానికి చేరుకుని సర్పంచ్ నేనావత్ లక్ష్మి సర్దార్ నాయక్ తగిన న్యాయం చేయాలని కోరారు గ్రామస్థులు రైతు కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్థులు, బాధిత రైతు కోరుతున్నారు.

# కరాటే క్లాస్ లో అడ్మిషన్ కి ఆహ్వానం మీ పిల్లలని విజేతలుగా మార్చండి




**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి :** దేవరకొండ పట్టణంలో బాయ్స్ జూనియర్ కళాశాలలో – సమ్మర్ స్పెషల్ కరాటే క్యాంప్ నిర్వహిస్తున్నాం
ఈ వేసవిలో మీ పిల్లలకు కేవలం ఆటలే కాదు.. ఆత్మరక్షణ, క్రమశిక్షణ మరియు ఆరోగ్యాన్ని బహుమతిగా ఇవ్వండి. జపాన్ కరాటే అసోసియేషన్, వారి ఆధ్వర్యంలో దేవరకొండలో భారీ వేసవి శిక్షణా శిబిరం! ప్రత్యేక ఆకర్షణలు: కరాటే ఽ కిక్ బాక్సింగ్ అత్యాధునిక మార్షల్ ఆర్ట్స్ మెళకువలు. ఆత్మరక్షణ (సెల్ఫ్ డిఫెన్స్): అమ్మాయిలకు అత్యంత అవసరమైన శిక్షణ.
ఆయుధ విద్య: నంచాక్, కర్ర సాము మరియు కత్తి సాము. ఫిట్‌నెస్: శారీరక దృఢత్వం కోసం ప్రత్యేక వ్యాయామాలు. తేదీలు: ఏప్రిల్ 25 నుండి జూన్ 10 వరకుసమయం: ఉదయం 5:30 నుండి 9:30 వరకుసాయంత్రం 5 నుండి 7 వరకు స్థలం: ప్రభుత్వ కళాశాల దేవరకొండ. వయస్సు: 5 ఏళ్లు పైబడిన వారు (బాలురు ఽ బాలికలు).నైపుణ్యం కలిగిన మాస్టర్ శ్రీను ఆధ్వర్యంలో ఈ శిక్షణ అత్యంత నాణ్యంగా నిర్వహించబడుతుంది.
అనుభవం కలిగిన శిక్షకుల బృందం:ఈ క్యాంప్‌లో మీకు/మీ పిల్లలకు శిక్షణ ఇవ్వడానికి నిపుణులైన మాస్టర్స్ సిద్ధంగా ఉన్నారు:మాస్టర్ బాలు: కరాటేలో అపారమైన అనుభవం కలిగిన వారు.మాస్టర్ ఆకాష్ (మూవీ ఆర్టిస్ట్): సినీ రంగంలో స్టంట్స్ మరియు కరాటే మెళకువలు తెలిసిన నిపుణులు.మాస్టర్ అంజి: విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో శిక్షణ ఇవ్వడంలో దిట్ట.మాస్టర్ రఫి: ఫిట్‌నెస్ మరియు సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్‌లో ప్రత్యేక శిక్షణ ఇస్తారు.
కొండమల్లె పల్లి బ్రాంచ్..మాస్టర్ సురేష్ కరాటే లో అపార మైనా అనుభవం కలిగినవారు
మాస్టర్ సంధ్యవిద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో శిక్షణ ఇవ్వడంలో దిట్ట.ఉమెన్స్ కు సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్‌లో ప్రత్యేక శిక్షణ ఇస్తారు.సెల్ 9502503412 80999 68085
"కరాటే నేర్చుకో – పొందు ఆత్మరక్షణ!"చేసుకో

# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన ఆర్డీఓ



**భవిష్యత్తు ప్రజా పాలన ప్రతినిధి అవినాష్: నారాయణపేట ఎప్రిల్ 21:** బర్త్ సర్టిఫికెట్ జారీ చేసేందుకు 25 వేలు లంచం తీసుకుంటూ నారాయణపేట ఆర్డీఓ రామచందర్ నాయక్ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుపట్టుబడ్డాడు. ఐదుగురు వ్యక్తులకు చెందిన బర్త్ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ఒక్కొక్కరి వద్ద నుంచి 5 వేలు మొత్తం 25 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. డీఎస్పీ బాలకృష్ణ వివరాలను మీడియాకు వెల్లడించారు. బర్త్ సర్టిఫికెట్ల జారీకి లంచం డిమాండ్ చేస్తున్నారని ఆర్డీఓ పై వచ్చిన ఫిర్యాదు మేరకు డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు చెప్పారు. ఒక్కో సర్టిఫికెట్ కు 7500 రూపాయలు డిమాండ్ చేయగా, చివరకు 5 వేలు తీసుకునేందుకు ఆర్డీఓ ఒప్పుకున్నారని, అందులో భాగంగా దాడి చేసి పట్టుకున్నామని చెప్పారు. ఏసీబీ అధికారులు ఆర్డీఓ కార్యాలయం తోపాటు నారాయణపేట లోని బాబా కాలనిలో నివాసం ఉంటున్న ఇంట్లో అధికారులు సోదాలు నిర్వహించారు లంచం తీసుకుంటూ ఆర్డీఓ పట్టుబడటంతో అధికారుల్లో కలకలం రేగింది.

# పట్లోళ్ల ఇంద్రారెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా శంకర్‌పల్లిలో ఘన నివాళి కార్యక్రమం

– బద్ధం శశిధర్ రెడ్డి పిలుపుతో భారీగా పాల్గొనాలని విజ్ఞప్తి



**శంకర్‌పల్లి ఏప్రిల్ 21 భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి / చేవెళ్ల నియోజకవర్గం :-** మాజీ హోంమంత్రి, తెలంగాణ టైగర్ స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి గారి 26వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 22న శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎక్స్ రోడ్ వద్ద ఉన్న ఇంద్రన్న విగ్రహం వద్ద ఘన నివాళి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు భారత రాష్ట్ర సమితి శంకర్‌పల్లి మున్సిపల్ అధ్యక్షులు బద్ధం శశిధర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం ఉదయం 10:00 గంటలకు ప్రారంభమవుతుందని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



తెలంగాణ అభివృద్ధికి పట్లోళ్ల ఇంద్రారెడ్డి చేసిన సేవలను స్మరించుకునే ఈ కార్యక్రమానికి ప్రజలు విస్తృతంగా తరలి రావాలని బద్ధం శశిధర్ రెడ్డి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.ఇంద్రన్న ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు

